క్లుప్తంగా

వీవీపురంలో ఎన్నికల ప్రచారం



జై..జగన్ నినాదాలు చేస్తున్న నాయకులు

దొనకొండ: స్థానిక వీవీపురం ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. మేము సిద్ధం.. మా బూత్ సిద్ధమంటూ ఓటర్లను ఉత్తేజ పరిచారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. మీ సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి దర్శి నియోజకవర్గ ఎమెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను నాయకులు కోరారు. గుంటు పోలయ్య, రామగిరి హుస్సేన్, ఎస్పీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రూ.1.35 లక్షల విలువైన సెల్‌ఫోన్లు చోరీ

మార్కాపురం: పట్టణంలోని సత్యనారాయణ స్వామి గుడివీధిలో ఉన్న ఓ సెల్‌షాపులో చోరీ జరిగినట్లు యజమాని షేక్ బాషా ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. అక్తా మొబైల్స్‌లో తాళం పగులకొట్టి షాపులో ఉన్న 5 మొబైల్స్‌ను తీసుకెళ్లినట్లు వీటి విలువ 1.35 లక్షల రూపాయలని ఎస్సై తెలిపారు. కాగా కళాశాల రోడ్డులో గుండంచర్లకు చెందిన కాటమయ్య 15 మద్యం బాటిళ్లు తీసుకెళ్తుండగా సదరు వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు.

31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

త్రిపురాంతకం: ఏపీఆర్ఎస్ గురుకుల పాఠశాలల్లో 2024–2025వ విద్యాసంవత్సరంలో చేరేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు ఏపీఆర్ఎస్ గణపవరం ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి తెలిపారు. త్రిపురాంతకం మండలం గణపవరంతో పాటు మిగిలిన పాఠశాలలు, కళాశాలల్లో చేరేందుకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని కోరారు. 5వ తరగతిలో పూర్తి సీట్లకు, మిగిలిన తరగతులకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని మోహన్‌రెడ్డి కోరారు.

సేవా సమితి ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా



ట్యాంకర్ ప్రారంభిస్తున్న నాయకులు

త్రిపురాంతకం: ప్రజల దాహార్తిని తీర్చడంలో భాగంగా శ్రీఅభయ ఆంజనేయస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నీరు సరఫరా చేస్తున్నట్లు సమితి అధ్యక్షుడు పాటిబండ్ల కృష్ణ తెలిపారు. త్రిపురాంతకం ప్రజలు గతంలో ఎన్నడూ లేని విధంగా తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు అభయ ఆంజనేయస్వామి సేవా సమితి నిధులతో సొంత బోరు వేసి ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు కృష్ణ తెలిపారు. ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఎస్.సుబ్బారావు, వెంకయ్య ఉన్నారు.

జగనన్నను గెలిపించేందుకు జనం సిద్ధం!



కరపత్రం అందజేస్తున్న కృష్ణచైతన్య

పొదిలి రూరల్: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గెలిపించడానికి జనం సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ యువ నాయుకుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పొదిలి నగర పంచాయతీ 5వ వార్డులో చినబస్టాండ్ నుంచి లక్ష్మీ శ్రీనివాస హాస్పిటల్ అడ్డరోడ్డు, నేతపాలెం, దాసరిగడ్డ వరకు ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ప్రచారానికి వచ్చిన నాయకులుకు స్థానికులు బండి అశోక్, భాను ప్రసాదు, ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్ళి అందరినీ పలకరిస్తూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు కరపత్రాలు అందజేశారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సుపరిపాలన అందిస్తున్న నాయకుడిగా వైఎస్ జగన్ చరిత్రలో నిలిచారన్నారు. ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేపీ రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్ బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు గుజ్జుల రమణారెడ్డి, కార్యదర్శి బ్రహ్మారెడ్డి, సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, యక్కలి శేషగిరిరావు, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కె. నరసింహారావు పాల్గొన్నారు.

పేదలందరికీ నవరత్నాలు

- వలంటీర్లతో ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- మళ్లీ పథకాలు అందాలంటే జగనన్న అధికారంలోకి రావాలి
- కార్యకర్తలు కాలర్ ఎగరేసి చెప్పుకునేలా జగనన్న పాలన
- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: నవరత్నాలు పేదలందలందరికీ వరాలుగా మారాయని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని కట్టుబడివారిపాలెం, దేవవరం, శేషంవారిపాలెం గ్రామాల్లో మన ఊరు మన శివన్న కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా హాజరైన శివప్రసాద్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గజమాలలతో హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు వివరించారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. పేదలందరూ బాగుండాలని, వారి పిల్లలు చదువులకు పేదరికం అడ్డు కాకూడదని భావించి అమ్మఒడి పథకం ప్రవేశ పెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది ఇంగ్లిష్ మీడియం చదువులు కూడా తమ పిల్లలకు అందిస్తుంటే సహించలేని చంద్రబాబు ఇంగ్లిష్ మీడియం అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు వారి పిల్లలు మాత్రమే ఇంగ్లిష్ మీడియం చదవాలనుంకుంటారని విమర్శించారు. విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా వంటి పథకాలు మహిళలను ఆదుకున్నాయని చెప్పారు. కాపు నేస్తం ద్వారా కాపు మహిళలకు జగనన్న చేసిన మేలు ఏ ప్రభుత్వాలు చేయలేదన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్ మేలు చేస్తుంటే.. దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా..అని వారిని కించపరిచిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. పేద ప్రజలకు మేలు చేసేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని స్థాపించారని చెప్పారు. ప్రజలకు జగనన్న చేస్తున్న మేలు మరిచి పోలేనిదన్నారు. చంద్రబాబుకు ఓటేయడం అంటే సంక్షేమ పథకాలు, అభివృద్ధి రద్దు చేసుకోవడమే అని స్పష్టం చేశారు. చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థను తీసివేసి మళ్లీ జన్మభూమి కమిటీలు తీసుకొచ్చి దోపిడి చేయాలనే లక్ష్యంతో ఉన్నాడని చెప్పారు. అటువంటి స్వార్థపరులకు అవకాశం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. 2014 ఎన్నికల్లో బాబు వస్తే జాబు వస్తుందని, ఉన్న జాబులను కూడా ఊడపీకిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించారన్నారు. దేశంలో అన్ని ఉద్యోగావకాశాలు ఇచ్చిన సీఎంగా జగనన్న చరిత్ర తిరగ రాశారన్నారు. జగనన్న పాలన ప్రతి వైఎస్సార్ సీపీ కార్యకర్త కాలర్ ఎగరేసుకుని తిరిగేలా ఉందన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సచివాలయాలు నిర్మాణాలు ఏర్పాటు చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసి గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేది దోచుకోవడం దాచుకోవడం కోసమేనని చెప్పారు. ఏపీలో అధికారంలో ఉండి ఇక్కడ దోచుకున్న డబ్బుతో తెలంగాణలో వందల కోట్లతో చంద్రబాబు ఇల్లు కట్టుకున్నారని చెప్పారు. ఏపీలో ఉండేందుకు ఇష్టం లేని వారు ఇక్కడ రాష్ట్రంపై ప్రేమతో పాలన చేస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చే సరికి ఇక్కడ చేసిందేమి లేక మూడు పార్టీలతో పొత్తు పెట్టుకుని తెలంగాణలో ఉంటూ ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు కట్టకట్టుకుని వచ్చారని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి జగన్‌కే సాధ్యమని, ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూచేపల్లి వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కేవీరెడ్డి, సాగర్ ప్రాజెక్టు మాజీ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీలు కొరివి ముసలయ్య, సోము దుర్గారెడ్డి, సర్పంచ్ జొన్నలగడ్డ కొర్నేలు, మాజీ ఉప సర్పంచ్ కోరే సుబ్బారావు, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రమల మధుసూదన్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, నాగేంద్రరెడ్డి, శేషం వెంకటేశ్వర్లు, పోతంశెట్టి నరసింహులు, శేషం లక్ష్మీనరసు, సానే ఆంజనేయులు, ఒక్కలపు మాలకొండయ్య, పోతంశెట్టి సుబ్బ నరసయ్య, ఏటి శ్రీను ప్రభాకర్, క్రిష్టిపాటి కోటేశ్వరరావు, పంట ఎలమంద, తలపాటి చెన్నయ్య, ఎనుముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

బేస్తవారిపేట: మంచి చేసిన ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని చిన్న ఓబినేనిపల్లె, నేకునాంబాద్, జేబీకే పురం, చెట్టిచర్ల, పూసలపాడు, పందిళ్లపల్లె, మోక్షగుండం పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గత ప్రభుత్వంలో పాలన ఎలా ఉంది, ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం ఎవరి హయాంలో జరిగిందో తెలపాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని, జగనన్నను సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. పేదల జీవితాల్లో మార్పు రావాలన్నా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను కుల,మత, పార్టీలకు అతీతంగా అందరికీ అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల గౌరవం కాపాడతానని, గ్రామాల్లో మీరిచ్చే హామీలకు బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. సీఎం జగనన్న ప్రజల నమ్మకాన్ని ఏ మాత్రం తగ్గకుండా ఐదేళ్లు పరిపాలన సాగించారన్నారు. టీడీపీ, పచ్చమీడియా చేసే దుష్ప్రచారాలను నమ్మొద్దని కోరారు. ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించే రూ.25 లక్షల ఆరోగ్య శ్రీ పథకం ఏ రాష్ట్రంలో లేదన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం విద్య తీసుకొచ్చారని, పాఠశాల విద్యలో సమూల మార్పులతో విద్యా విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాలతో మహిళల ఆర్థిక పరిపుష్టికి తోడ్పాటు అందించారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి పథకంలో అక్కచెల్లెమ్మలకే పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కేపీ సూచించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో ప్రతి నాయకుడు, కార్యకర్తను కేపీ నాగార్జునరెడ్డి సొంత కుటుంబ సభ్యుడిగానే చూసుకుంటాడని, రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజారంజకపాలన చేశారన్నారు. ప్రతి కుటుంబానికి మంచి చేసిన వైఎస్సార్ సీపీ గెలుపుకోసం అందరం కష్టపడి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేపీ, మాజీ ఎమ్మెల్యే ఉడుములను శాలువా, పూలమాలలతో ప్రతి పంచాయతీలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కో ఆర్డినేటర్ టీవీఎస్‌పీ శర్మ, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, గుంటి చిరంజీవి, సర్పంచ్‌లు మొగుళ్లూరి వెంకటేశ్వర్లు, ఆర్లగడ్డ దానమ్మ, ఆవుల అరుణకుమారి, పోతుల వెంకట కృష్ణారెడ్డి, పీవీ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చిలకల బాలరంగారెడ్డి, తమ్మినేని కోటమ్మ, వెన్నా వెంకట లక్ష్మమ్మ, ఆవుల రంగమ్మ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, మాజీ సైనికుల సంక్షేమ సంఘ మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నాకు నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ సభ్యుల మద్దతు



ఎమ్మెల్యే రాంబాబును సన్మానిస్తున్న నవ్యాంధ్ర సభ్యులు

మార్కాపురంటౌన్: పట్టణంలోని నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే అన్నా రాంబాబును ఆయన నివాసంలో శనివారం కలిసి మద్దతు తెలిపి సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని ఇవన్నీ కొనసాగాలంటే మరోసారి గెలిపించాలని రాంబాబు విజ్ఞప్తి చేశారు. వీరి వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి



శివరాంపురంలో మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: జగనన్నతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని త్వరలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఫ్యానుగుర్తుపై ఓటువేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని శివరాంపురంలో మాట్లాడారు. ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నూటికి నూరుశాతం నెరవేర్చారన్నారు. నవరత్నాలతో ప్రజల జీవితాల్లో గొప్పమార్పులు తెచ్చాయన్నారు. నాడు నేడుతో పాఠశాలలు, వైద్యశాలలు అభివృద్ధి చెందాయన్నారు. వ్యవసాయాన్ని పండుగలాగా చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయండి



బాలినేనిని సన్మానించిన షంషేర్ అలీబేగ్

మార్కాపురం: పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులతో పాటు ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్‌కు పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సూచించారు. వీరిరువురినీ షంషేర్ అలీబేగ్ ఒంగోలులోని వారి నివాసాల వద్ద కలిసి సన్మానించారు. తనకు పదవి రావడంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ ప్రకాశంలోని మూడు నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈయన వెంట బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, జి. రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన కొండ్రు రాంబాబుపై దాడి చేసి, కులం పేరుతో దూషించినట్లు వైద్యశాల నుంచి అందిన రిపోర్టు మేరకు చింతలపాలెం గ్రామానికి చెందిన పోటు కోటేశ్వరరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వైవీ రమణయ్య శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివరామపురం గ్రామానికి చెందిన కొండ్రు రాంబాబు సేల్స్‌మన్‌గా చింతలపాలెం గ్రామానికి చెందిన పోటు కోటేశ్వరరావు సూపర్‌వైజర్‌గా తాళ్లూరులోని ప్రభుత్వ మద్యం దుకాణంలో ఉద్యోగం చేస్తున్నారు. ఇదిలా ఉంటే చుట్టుపక్కల గ్రామాల నుంచి మందుషాపుల నుంచి వచ్చే వాళ్ల వద్ద అదనంగా పది రూపాయలు వసూలు చేయాలని సేల్స్‌మెన్ రాంబాబును సూపర్‌వైజర్ కోటేశ్వరరావు ఆదేశించాడు. అతని ఆదేశాలను రాంబాబు పట్టించుకోలేదు. దీంతో ఉన్నతాధికారులకు రాంబాబుపై దొంగ లెక్కలు చూపి స్థానని బెదిరించేవాడు. ఇద్దరి మధ్య మనస్పర్ధలు పెరిగాయి. జరిగిన విషయాలను రాంబాబు ఉన్నతాధికారులకు తెలియజేశారు. విచారణ అనంతరం ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ నెల 22వ తేదీన రాంబాబు ద్విచక్ర వాహనంపై చీమకుర్తి బయల్దేరాడు. మార్గం మధ్యలో కాపుగాచిన కోటేశ్వరరావు తన స్నేహితుడితో కలిసి రాంబాబుపై రాళ్లతో దాడి చేసి కులం పేరుతో దూషించాడు. గాయాలపాలైన రాంబాబు వైద్యశాలలో చేరాడు.

12 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



నాయకులకు కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: పట్టణంలోని నేతపాలేనికి చెందిన 12 కుటుంబాల వారు శనివారం రాత్రి మార్కాపురం యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కృష్ణ చైతన్య కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేదలకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. ఇన్ని సంవత్సరాలు చంద్రబాబును నమ్మి మోస పోయామన్నారు. పార్టీలో చేరిన వారిలో కె. పుల్లారావు, డి. అంకరావు, ఏ. శ్రీను, ఎస్. చెన్నయ్య, కె. శ్రీను, గుర్రం బద్రి, టి. రాకేష్, కొండ శశి, కూకట్‌పల్లి నరసింహారావు, టి. రాజేశ్వరరావు, డి. ఏడుకొండలు చేరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం, బండి అశోక్, భాను ప్రసాదు, ఫిరోజ్ తదితరులున్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే కేపీ



ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న గఫార్ అలీఖాన్

కంభం: స్థానిక కూరగాయల మార్కెట్‌లో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్‌లు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎంజీ బీఈడీ కళాశాలల కరస్పాండెంట్ గఫార్ అలీఖాన్ వారికి శాలువాతో సత్కరించారు. రంజాన్ మాసంలో అల్లా దయతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కంభం, హజరత్‌గూడెం, లింగోజీపల్లి, తురిమెళ్ల, బేస్తవారిపేట నుంచి సుమారు రెండు వేలకుపైగా ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. 19 సంవత్సరాలుగా ఏటా మార్కెట్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు గఫార్ అలీఖాన్ తెలిపారు. రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, ముస్లిం పెద్దలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు బల్లల బహూకరణ

ముండ్లమూరు: స్థానిక ఎస్సీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 35 వేల విలువైన బల్లలను హెచ్ఎం శ్రీనివాసరావుకు ఎన్ఆర్ఐ తాతపూడి థామస్ సోదరుడు తాతపూడి జస్సీ శనివారం బహూకరించారు. ముండ్లమూరుకు చెందిన తాతపూడి దేవదానం, గ్రేసమ్మల రెండో కుమారుడు లండన్‌లో స్థిరపడ్డారు. లండన్‌కు చెందిన మహిళతో వివాహం చేసుకున్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు బల్లలు అందజేశారు. తక్కువ మంది విద్యార్థులు ఉండటంతో నాడు–నేడుకి పాఠశాల ఎంపిక కాలేదు. దీంతో విద్యార్థులు నేలపై కూర్చుంటున్నారు. స్థానికుల ద్వారా సమస్యను తెలుసుకున్న థామస్ రూ.35 వేల విలువైన ఆరు బల్లలు సమకూర్చగా థామస్ సోదరుడు జస్సీ పాఠశాలలో హెచ్ఎంకి అందజేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల హెచ్ఎం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

వేడుకగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



కొనకనమిట్ల: దర్శనమిస్తున్న ఉత్సవ మూర్తులు

కొనకనమిట్ల: నమో వేంకటేశాయా నమోనమః అంటూ జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రం వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి బ్రహ్మోత్సవాలు వేడుకగా ప్రారంభించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీలక్ష్మీ అలివేలుమంగా వెలుగొండ వెంకటేశ్వరస్వామి వార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిపించారు. ఆదివారం పగలు ధ్వజారోహణ కార్యక్రమం, రాత్రికి శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంకురార్పణ కార్యక్రమంతో మొదలై ఏప్రిల్ 4న జరిగే పూర్ణాహుతి, చక్రతీర్థం, వసంతోత్సవంతో ముగుస్తాయన్నారు. నిత్యం శ్రీవారికి ఉత్సవాలు నిర్వహించటంతో పాటు ఈ నెల 30, 31, ఏప్రిల్ 1వ తేదీల్లో రాష్ట్ర స్థాయి పశు ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. శ్రీవారి ఆలయం, పీట మీదల క్షమ్మ ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

జూదరుల అరెస్టు

గిద్దలూరు రూరల్: మండలంలోని త్రిపురాపురం గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న ఇద్దరిని శనివారం స్థానిక సీఐ వైవీ సోమయ్య అరెస్టు చేశారు. అందిన సమాచారం ప్రకారం.. పేకాట ఆడుతున్నారని సమాచారం అదడంతో సీఐ తన సిబ్బందితో సహ సంఘటన స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. జూదరుల నుంచి రూ.46,120 నగదు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

అర్హులకు సంక్షేమ పథకాలు



ప్రచారం చేస్తున్న కేపీ సతీమణి కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్ సీపీ గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని భూపాల్‌రెడ్డి కాలనీ, కృష్ణాథియేటర్ వెనుకాల వీధి, వివేకానంద కాలనీల్లో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, గిద్దలూరులో నాగార్జునరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలంటే మీరందరకు తప్పకుండా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలు చేరవేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేశారు. వైస్ చైర్మన్ కాతాదీపికా, కౌన్సిలర్లు, దేమా చౌడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, ఎమ్మెల్యే అక్క పద్మ, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు నాసరి శ్రీను, దేమా శ్రీరాములు యాదవ్, షేక్ మస్తాన్‌వలి, బాలచెన్నయ్య, దళిత నాయకుడు పెరిక జయరావు, శ్రీకాంత్‌రెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, శ్రేష్ఠవలి, బెల్లం రమాదేవి, బండారు నిర్మలాదేవి, సునిల్‌రెడ్డి, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల నేడు

కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలోని అమ్మలుగన్న అమ్మ ఆదిశక్తి చౌడేశ్వరిదేవి అమ్మవారి తిరునాళ్ల ఆదివారం జరగనుంది. పూర్వం గ్రామానికి పడమర దిశగా ఉన్న పొలంలో నాగలితో దుక్కి దున్నుతున్న రైతు నాగలి కర్రకు తగిలి రాతిశిల్పం పైకి వచ్చింది. ఆ శిల్పాన్ని గమనించక రైతు గట్టుపక్కన పడవేసి ఇంటికి వెళ్ళాడు. ఆ రాత్రి రైతు నిద్రిస్తుండగా కలలోకి వచ్చిన అమ్మవారు, నేను దేవతా మూర్తినని, నన్ను గమనించక గట్టుపై వేశావని.. నాకు గుడి కట్టించి పూజలు చేయాల్సిందిగా చెప్పి అంతర్థానమైంది. రైతు ఆ దేవతా మాటలను గ్రామంలో అందరికీ తెలిపాడు. ఆమేరకు గ్రామస్తులంతా కలిసి పొలంలో చౌడేశ్వరి అమ్మవారికి గుడి కట్టించి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నిత్యం పూజలు చేస్తున్నారు.

గ్రామంలో 50 కుటుంబాలుగా ఉన్న తొగట వీర క్షత్రియులు నిత్యం అమ్మవారిని కులదేవతగా కొలుస్తుంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున శ్రీచౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ళు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆది, సోమవారాల్లో తిరునాళ్ళ నిర్వహణకు గ్రామ పెద్దలు సమాయత్తమవుతున్నారు. దేవాలయానికి రంగులు వేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. నూతనంగా ఆలయ ముఖద్వారం నిర్మించారు. ఆదివారం పగలు పూజలు, నైవేద్యాలు సమర్పించి, తెల్లవారు జామున అమ్మవారికి జ్యోతి ఉత్సవాలు నిర్వహిస్తారు. పరిసర గ్రామాల ప్రజలతో పాటు విజయవాడ, గుంటూరు, వినుకొండ, మార్కాపురం ప్రాంతాల నుంచి భక్తులు ఉత్సవాల రోజున తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. అమ్మవారిని ఆత్మసాక్షిగా పూజించి కోరికలు కోరితే, తప్పక నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఉత్సవాలు జరిగే రెండు రోజులు గ్రామంలో పండగ వాతావరణం కనిపిస్తుంది. బంధు, మిత్రులతో కలిసి ఉత్సాహంగా తిరునాళ్ళను వైభవంగా జరుపుతారు. అయితే ఎన్నికల కోడ్ రావటం వలన విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు తెలిపారు.

నేడు అన్నా ప్రచార యాత్ర

మార్కాపురం టౌన్: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రచార యాత్ర ఆదివారం ఉదయం 7 గంటలకు విజయా టాకీస్ వద్ద నుంచి ప్రారంభమవుతుందని మున్సిపల్ చైర్మన్ కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఈ ప్రచారంలో ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకట రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అలీబేగ్‌తో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జిలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, జగనన్న అభిమానులు పాల్గొంటారని తెలిపారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

మార్కాపురం డివిజన్

99516 02963 (మార్కాపురం)

99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com